తెలుగు దినపత్రిక
# డైలీ రిపోర్ట్
DAILY REPORT




సంపుటి: 1 | సంచిక: 96 | పేజీలు: 4 | ఎడిటర్ : బక్క రవీందర్ | ప్రచురణ: హైదరాబాద్ | బుధవారం 13 -11-2024 | వెల: 5/రూ -



### లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల్లో

# టెన్షన్ టెన్షన్

**అర్ధరాత్రి గ్రామాలను చుట్టుముట్టిన300 మంది పోలీసులు**

**50 మంది రైతులు, యువకుల అరెస్టు.. ముందే తండాలు వదిలివెళ్లిన కొందరు**

**రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపినమహిళలు, చిన్నారులు, వృద్ధులు**

**ఉదయం 8 గంటలకల్లా 3 గ్రామాలూ ఖాళీ**

కొడంగల్: కలెక్టర్‌పై జరిగిన దాడితో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్లతో పాటు మరో రెండు గ్రామాల్లో సోమవారం రాత్రి భయానక వాతావరణం నెలకొంది. మంగళవారం ఉదయానికల్లా మూడు గ్రామాలూ నిర్మానుష్యంగా మారిపోయాయి. ఇక్కడ ఫార్మా సిటీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్న స్థానికులు భూ సేకరణ సమావేశానికి

- మిగతా 2వ పేజీలో



### తొలి దశలో పైచేయి

# ఎవరిదో?

**నేడు జార్ఖండ్‌లో మొదటి దశ పోలింగ్**

**43 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఎన్నిక**

**వీటిల్లో 20 ఎస్టీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలు**

**భారీగా ఆశలు పెట్టుకున్న ఇండియా కూటమి**

**పట్టు సాధించేందుకు కమలం ప్రయత్నాలు**

**బరిలో చంపయీ సొరేన్ సహా కీలక నేతలు**

రాంచి, నవంబర్ 12: జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల మొదటి దశ పోలింగ్ బుధవారం జరగనుంది. రాష్ట్రంలోని మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 43 స్థానాలకు తొలి విడతలో ఓటింగ్ జరుగుతుంది. మొదటి దశలో 1.37 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 683 మంది అభ్యర్థులు బరిలో ఉండగా వీరిలో 609 మంది పురుషులు, 73 మంది మహిళలు, ఒకరు ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. ఉదయం 7 గంటల నుంచి కొన్ని స్థానాలకు సాయంత్రం నాలుగు గంటల వరకు, మరికొన్నింట ఐదు గంటల వరకు పోలింగ్ జరగనుంది.

- మిగతా 2వ పేజీలో

# బూతులు తిడితే ప్రజలు స్వాగతించరు..

**వైసీపీ ఎమ్మెల్యేల్లా చేయొద్దు: సీఎం.. కూటమి ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు**



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం దెబ్బతిన్న వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ముందుకెళుతోందని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "నేను నాలుగో సారి సీఎం అయ్యా. కానీ ఎప్పుడూ ఇంతలా వ్యవస్థల విధ్వంసం చూడలేదు.

**ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం మన విధి**

**వ్యవస్థలన్నీ పతనావస్థకు చేరాయి**

**150 రోజుల్లో గాడిన పెట్టాం**

**ఇసుక, మద్యం జోలికి ఎవరూ వెళ్లొద్దు**

**ప్రతి ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలి**

**నియోజకవర్గానికో ఇండస్ట్రియల్ పార్కు**

**ఎమ్మెల్యేలే వాటికి ఛైర్మన్లు**

**సచివాలయ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ**

**కూటమి సభ్యుల శిక్షణ కార్యక్రమం,**

**ప్రత్యేక సమావేశంలో చంద్రబాబు**

అమరావతి: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం దెబ్బతిన్న వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ముందుకెళుతోందని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. "నేను నాలుగో సారి సీఎం అయ్యా. కానీ ఎప్పుడూ ఇంతలా వ్యవస్థల విధ్వంసం చూడలేదు. వ్యవస్థలన్నీ పతనావస్థకు చేరాయి. లోతుకు వెళ్లే కొద్దీ భయంకర విషయాలు బయటపడుతున్నాయి. వాటన్నింటినీ 150 రోజుల్లో గాడిన పెట్టాం. ఇక వేగం పెంచాల్సిన అవసరం ఉంది" అని చంద్రబాబు స్పష్టంచేశారు. మంగళవారం మధ్యాహ్నం వెలగపూడిలోని అసెంబ్లీలో ఎన్డీయే ఎల్పీ సమావేశాన్ని ఆయన నిర్వహించారు.

- మిగతా 2వ పేజీలో



**బీఆర్ నాయుడిని ఎందుకు జైలుకు పంపలేదు?: పోసాని**

2లో



## సైతాన్ సైన్యానికి నేత జగన్

**నాపై తప్పుడు ప్రచారం చేయించింది ఆయనే**

**విషనాగులతో పాటు అనకొండనూ పట్టాలి**

**అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకపోతే రాజీనామా చేయాలి**

**11 సీట్లే ఎందుకొచ్చాయో ఆత్మవిమర్శ చేసుకోవాలి**

**వైసీపీ ఎమ్మెల్యేలకు షర్మిల బహిరంగ లేఖ**

# అమృత్ టెండర్లలో సీఎం భారీ అవినీతి!: కేటీఆర్

**ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధన ఉల్లంఘనకు పాల్పడ్డారు: కేటీఆర్**

**బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ.1,137 కోట్ల పనులను అప్పగించారు..**


**విచారణ జరిపి టెండర్లను రద్దు చేయాలి**

**రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి**

**కేంద్ర మంత్రి ఖట్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిర్యాదు**

న్యూఢిల్లీ: అమృత్ పథకం టెండర్లలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీస్థాయిలో అవినీతికి పాల్పడ్డారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ నిబంధనను ఉల్లంఘించి తన బావమరిది సృజన్ రెడ్డికి చెందిన కంపెనీకి రూ.1,137 కోట్ల విలువ చేసే పనులను అప్పగించారన్నారు. కేవలం సీఎం బావమరిది అనే ఒకే ఒక్క అర్హతతో ఇంత పెద్దఎత్తున పనులను కట్టబెట్టారని మండిపడ్డారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శలు సంధించారు.





# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

**ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం**

**కాంగ్రెస్ రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ అని ధ్వజం**

**మహారాష్ట్రలో మోదీ ఎన్నికల ప్రచారం**

2లో

# కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు

**హైదరాబాద్‌లో ఉన్న ల్యాబ్ ఆధునీకరణ**

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా వెల్లడి**

**ఫార్మా కంపెనీలు, దుకాణాల్లోవిస్తృత తనిఖీలకు ఆదేశం**



# సైతాన్ సైన్యానికి నేత జగన్

అమరావతి: ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల.. వైసీపీ సోషల్ మీడియాను సైతాన్ సైన్యంతో పోల్చారు. ఈ సైతాన్ సైన్యానికి నాయకుడు జగన్మోహన్‌రెడ్డేనని అన్నారు. 'సోషల్‌మీడియాలో అసభ్యంగా పోస్టులు చేసిన విషనాగులను పట్టుకుటున్నారు. వాటిని పెంచుతున్న అనకొండను కూడా పట్టుకోవాలి' అని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోషల్ మీడియాలో తనపై తప్పుడు ప్రచారం చేయించింది జగన్మోహన్ రెడ్డేనని షర్మిల కుండబద్దలు గొట్టారు. మహిళలపైనా, అమ్మ, చెల్లెళ్లపైనా వికృతంగా పోస్టులు పెడుతుంటే ఆపలేదంటే.. వాటి వెనుక జగన్ ఉన్నట్టేకదా అని ప్రశ్నించారు. మంగళవారం విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో షర్మిల మాట్లాడారు. 'ప్రతిపక్ష నేత హోదా ఇస్తేనే అసెంబ్లీకి వెళ్తాననడం జగన్‌కు భావ్యమేనా?, నియోజకవర్గంలో గెలిపించిన ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా లేవనెత్తాల్సిన బాధ్యత జగన్‌కు లేదా?' అని నిలదీశారు. అసెంబ్లీలో మైకు ఇవ్వని పరిస్థితి రావడానికి జగన్ స్వయంకృపరాధమని పేర్కొన్నారు. 'కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశ పెడితే అసెంబ్లీకి వెళ్లరా? బడ్జెట్ పద్దులపై ప్రతిపక్షంకాక మరెవరు ప్రశ్నిస్తారు? ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టేది ఎవరు?' అని ప్రశ్నించారు.అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసే దమ్మూ ధైర్యం లేకపోతే జగన్ సహా వైసీపీ సభ్యులు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు వైసీపీ ఎమ్మెల్యేలకు ఆమె బహిరంగ లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా బడ్జెట్ కాదని.. కూటమి పార్టీల మరో మేనిఫెస్టోగా ఉందని విమర్శించారు. 'కూటమి ప్రవేశపెట్టింది బడ్జెట్టో, మేనిఫెస్టోనో అర్థం కావడంలేదు.

# అమృత్ టెండర్లలో సీఎం భారీ అవినీతి!: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సోమవారం రాత్రి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దామోదరరావు, సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపీలు మాలోత్ కవిత, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి కేటీఆర్ కేంద్ర మంత్రి ఖట్టర్‌ను కలిసి అమృత్ టెండర్లలో జరిగిన స్కాంపై ఫిర్యాదు చేశారు.

అమృత్ టెండర్లలో ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి చెందిన కంపెనీ 'శోధా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్'రూ.1,137 కోట్ల పనులను దక్కించుకుందని కేటీఆర్ ఆరోపించారు. 2021%-%22 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 2.20 కోట్ల లాభాన్ని చూపించిన కంపెనీకి రూ.1,137 కోట్ల పనులు ఎలా కట్టబెడతారని ఫిర్యాదులో ప్రశ్నించారు. ఏమాత్రం అనుభవం, అర్హత లేని కంపెనీకి ఇన్ని కోట్ల పనులు అప్పగించారంటే తెర వెనుక భారీ అవినీతి బాగోతం నడిచిందనే విషయం అర్థమవుతోందని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అవినీతికి పాల్పడ్డారని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యమంత్రి బావమరిది కంపెనీ కావటంతోనే ఇండియన్ హ్యూమ్ పైప్స్ లిమిటెడ్ సంస్థ మొత్తం ప్రాజెక్ట్‌లో 80 శాతం పనులను శోధా సంస్థకు అప్పగించిందన్నారు. ఈ టెండర్లలో సీఎం బావమరిది ప్రధాన భాగస్వామి అని తెలిపారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధనను ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా.. వారిపై వేటు వేయొచ్చని కేటీఆర్ చెప్పారు. ఇందుకు సంబంధించి పలు కేసులను కూడా ఆయన ఉదహరించారు. జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ గనుల కేటాయింపు, 1983లో బిహారీలాల్ దోబ్రే వర్సెస్ రోషన్ లాల్ దోబ్రే కేసు, 2005లో శత్రుచర్ల చంద్రశేఖర్ రాజు వర్సెస్ వైరిచెర్ల ప్రదీప్ కుమార్ దేవ్ కేసు, 2001లో జయా బచ్చన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు, 2003లో దివ్య ప్రకాష్ వర్సెస్ కులతార్ చంద్ రాణా కేసులను కేటీఆర్ కేంద్రమంత్రికి వివరించారు. 2014లో హరియాణాలో సోనియాగాంధీ అల్లుడు రాబర్ట్ వాద్రా కేసులనూ ప్రస్తావించారు.

# తొలి దశలో పైచేయి ఎవరిదో?

మొదటి విడత పోలింగ్ జరిగే స్థానాల్లో ఇప్పటికే ప్రచారపర్వం ముగిసింది.తొలి దశ పోలింగ్ జరగనున్న అన్ని స్థానాల్లో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. 2019 ఎన్నికల్లో ఈ 43 స్థానాల్లో 25 స్థానాలను జేఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గెలుచుకోగా, బీజేపీ కేవలం 13 స్థానాలను, స్వతంత్రులు రెండు స్థానాలను, ఎన్సీపీ ఒక్క సీటును, జేవీఎం ఒక్క సీటును దక్కించుకున్నాయి. 43 నియోజవకర్గాల్లో 20 ఎస్టీ రిజర్వుడ్, ఆరు ఎస్సీ రిజర్వుడ్ స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో వీటిల్లో 18 స్థానాలను కాంగ్రెస్, జేఎంఎం, ఆర్జేడీ కూటమే దక్కించుకోగా, రెండింటిని మాత్రమే బీజేపీ గెలుచుకుంది. ఈసారి కూడా ఎస్టీ రిజర్వుడ్ స్థానాలపై ఇండియా కూటమి భారీగా ఆశలు పెట్టుకున్నది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అరెస్టుపై సానుభూతి కలిసొస్తుందని భావిస్తున్నది. సోరెన్ సైతం ప్రధానంగా ఎస్టీల హక్కులనే ప్రస్తావిస్తూ ప్రచారం చేశారు. బీజేపీ కూడా గిరిజన ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించింది. తొలి దశ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి చంపయీ సోరెన్‌తో పాటు ఆరుగురు మంత్రులు, పలువురు కీలక నేతలు రంగంలో ఉన్నారు. నెల క్రితం జేఎంఎంను వీడి బీజేపీలో చేరిన చంపయీ సోరెన్ మరోసారి సరైకెల్లా నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. 1991 నుంచి ఇక్కడ ఆయన ఆరుసార్లు విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఆయనపై బీజేపీ తరపున పోటీ చేసి ఓడిన గణేశ్ మహలి ఈసారి జేఎంఎం నుంచి పోటీ చేస్తుండటంతో ఈ నియోజవకర్గంలో ఎన్నిక ఆసక్తికరంగా మారింది. రాంచి, జంషేడ్‌పూర్ పశ్చిమ, తూర్పు, జగన్నాథ్‌పూర్, లొహర్దగ, గర్వ్హా, చైబాసా, లతేహర్, పోట్క వంటి స్థానాలూ కీలకంగా మారాయి. జగన్నాథ్‌పూర్ నుంచి మాజీ ముఖ్యమంత్రి మధు కోడా భార్య గీతా కోడా, పోట్ల నుంచి మరో మాజీ ముఖ్యమంత్రి అర్జున్ ముండా భార్య మీరా బీజేపీ నుంచి పోటీ చేస్తుండటంలో ఈ స్థానాలపై ఆసక్తి నెలకొన్నది.

# బీఆర్ నాయుడిని ఎందుకు జైలుకు పంపలేదు?: పోసాని

హైదరాబాద్: ప్రజల తరఫున ప్రశ్నించడం మానేశాయని వైఎస్సార్‌సీపీ నేత పోసాని కృష్ణ మురళి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఏపీలో అరాచక పాలన జరుగుతుందని ధ్వజమెత్తారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్ అని ప్రచారం చేశాడు. ఇవ్వడం మానేశాడు. బస్సులు ఫ్రీ, ఆడపిల్లలకు 15 వేలు అన్నాడు. ఇంతవరకు ఇవ్వలేదు. హామీల గురించి ప్రశ్నిస్తున్నవారిని అరెస్టులు చేయిస్తున్నాడు" అంటూ పోసాని నిలదీశారు.'నేను రోడ్డు మీదకు వస్తే కార్యకర్తతో చంపించే లెవెల్‌లో టీవీ 5 కథనాలు ఉన్నాయి. నేను సైకో అని.. పార్టీలు మారతానని ప్రచారం చేస్తోంది. చంద్రబాబు ఆరు వందల వాగ్దానాలు చేశాడు. మేము ఎందుకు ప్రశ్నించకూడదు. నాలాంటి వాళ్లను తిట్టినందుకు టీవీ5 నాయుడికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చారు. చంద్రబాబు కాళ్ల దగ్గరకు వెళ్లి డబ్బు సంపాదించుకున్నారు. బీఆర్ నాయుడు సినిమా ఇండస్ట్రీని తిట్టించాడు. సినీ ఇండస్ట్రీలో ఆడవాళ్లను తిట్టించిన బీఆర్‌నాయుడిని ఎందుకు జైలుకు పపలేదు?'??' అని పోసాని ప్రశ్నించారు.'

# లగచర్ల, రోటిబండ, పులిచర్లకుంట తండాల్లో టెన్షన్ టెన్షన్



(మొదటి పేజీ తరువాయి)

హాజరైన కలెక్టర్ సహా ఉన్నతాధికారులపై దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాత్రి ఒంటిగంట సమయంలో లగచర్లకు చేరుకున్న సుమారు 300 మంది సాయుధ పోలీసులు 2 గంటల ప్రాంతంలో లగచర్ల, రోటిబండతండా, పులిచెర్లకుంట తండాలను అష్ట దిగ్బంధనం చేశారు. ఇళ్లలో నిద్రిస్తున్న రైతులు, యువకులను అదుపులోకి తీసుకున్నారు. పిలిచినా స్పందించని వారి తలుపులు బద్ధలుకొట్టి లోనికి వెళ్లారు. మూడు గ్రామాల్లో సుమారు 50 మందికి పైగా అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అనుమానితులను గుర్తించిన పోలీసులు వారి సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు.

ఏ ఇంటిని చూసినా తాళాలే..

అర్ధరాత్రి వేళ పోలీసులు తమ కుటుంబ సభ్యులను తీసుకెళ్లడంతో మహిళలు భయాందోళనకు గుర య్యారు. అయితే ఎప్పుడైనా పోలీసులు దాడి చేసే అవకాశం ఉందని ఊహించిన పలువురు సాయంత్రంలోపే బంధువుల ఇళ్లకు వెళ్లిపోయారు.

రాత్రి వేళ పోలీసులు రావడంతో భయకంపితులైన మిగిలిన వారు ఉదయాన్నే ఇతర గ్రామాలకు తరలివెళ్లారు. దీంతో ఉదయం 8 గంటల లోపే గ్రామాలు ఖాళీ అయిపోయాయి. గ్రామాల్లో ఏ ఇంటిని చూసి నా తాళాలే దర్శనమిచ్చాయి. పశువులు, గొర్రెలు, మేకలు మాత్రం దొడ్లలోనే ఉన్నాయి.

**పోలీసుల అదుపులోనే 16 మంది**

అనుమానంతో అదుపులోకి తీసుకున్న సుమారు 50 మందిని పోలీసులు మంగళవారం తెల్లవారుజామున పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు చూపిస్తూ విచారణ నిర్వహించారు. దాడికి పాల్పడిన వారి, ఇందుకు ప్రేరేపించిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఘటనతో సంబంధం ఉన్న 16 మందిని పీఎస్‌లోనే ఉంచుకుని మిగిలిన వారిని వదిలేశారు. 16 మందికి పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. వీరిని కొడంగల్ న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైతుల దాడిలో గాయపడిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి సోమవారం సాయంత్రం నిమ్స్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నారు.

**బీఆర్ఎస్ నేతల అరెస్టు**

లగచర్లలో ఫార్మా బాధిత రైతులను పరామర్శించేందుకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు.. మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు పట్నం నరేందర్‌రెడ్డి, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద్‌పటేల్, కార్తీక్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ నుంచి లగచర్లకు వెళ్తుండగా చన్గోముల్ పోలీస్ స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. సుమారు 40 నిమిషాల తర్వాత హైదరాబాద్ పంపించేశారు. ఈ సందర్భంగా మధుసూదనాచారి మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ ప్రజల బతుకులను బజారుకీడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతోందని అన్నారు. ఫార్మా కంపెనీ కోసం తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న భూములను లాక్కుని, వారి జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారన్నారు.రైతులపై పెట్టిన కేసులను బేషరతుగా వెనక్కి తీసుకోని పక్షంలో బీఆర్ఎస్ తరఫున ఆందోళన తప్పదని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి అనాలోచిత నిర్ణయాలు, ప్రతీకారేచ్ఛతోనే ఇలాంటి దుష్పరిణామాలు జరుగుతున్నాయని ప్రవీణ్‌కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్ ఏనాడూ అధికారులపై దాడులను ప్రోత్సహించలేదన్నారు.

# బూతులు తిడితే ప్రజలు స్వాగతించరు..

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో... బడ్జెట్‌పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలోనూ చంద్రబాబు ప్రసంగించారు. ఇసుక, మద్యం జోలికి వెళ్లొద్దని ఎమ్మెల్యేలను ఆదేశించారు. "అసెంబ్లీలో ప్రతిపక్షం లేదు కదా....అని అనుకోవద్దు. ప్రతిపక్ష పార్టీకి బాధ్యత లేదు. కానీ మనకు బాధ్యత ఉంది. మనం ప్రజలకు జవాబుదారీగా పని చేద్దాం" అని కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు హితవు పలికారు. "అధికారంలోకి రాగానే ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం. ఐదేళ్ల విధ్వంసాన్ని ప్రజలనకు ఆ శ్వేతపత్రాల ద్వారా తెలియజేశాం. ప్రజలు గెలవాలి... రాష్ట్రం నిలవాలి అని ఎన్నికల ముందు పిలుపునిచ్చాం. ప్రజలు మన పక్షాన నిలిచి గెలిపించారు.. ఇప్పుడు వారి ఆకాంక్షలను మనం నెరవేర్చాలి" అని నిర్దేశించారు. కేంద్రం సహకరించకుంటే చాలా ఇబ్బందులు పడేవాళ్లమని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేకపోయేవారమని తెలిపారు. "మనం అధికారంలోకి వచ్చిన 150 రోజుల్లో అనేక హామీలు అమలు చేసి, పలు కార్యక్రమాలు చేపట్టాం. ఏ రాష్ట్రంలో ఇవ్వనిస్థాయిలో 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లతో పాటు దీపావళి నుంచి దీపం – 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ కూడా అందిస్తున్నాం. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతోపాటు అభివృద్ధిని కూడా జోడెద్దుల బండి మాదిరి ముందుకు తీసుకెళుతున్నాం. అభివృద్ధి చేస్తే సంపద పెరుగుతుంది. సంపద పెరిగితే సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అమలు చేయవచ్చు. ఎస్సీ వర్గీకరణపైనా ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడాం. జిల్లా వారీగా ఏబీసీ కేటగిరీలు పెట్టి జిల్లా, జోన్, స్టేట్ వారీగా కమిటీలు వేసి అమలు చేస్తాం. ప్రతి ఒక్కరూ పేదలతో మమేకమవ్వాలి. వారి కనీస అవసరాలు తీర్చాలి" అని ముఖ్యమంత్రి కోరారు. ఇంకా చంద్రబాబు ఏమన్నారంటే..

**ప్రజా సమస్యలపై...**

"ప్రతి ఎమ్మెల్యే జాగ్రత్తగా ఉండాలి. బిల్లులు, పాలసీలపై అధ్యయనం చేయాలి. పబ్లిక్ గవర్నెన్స్‌లో ఎమ్మెల్యేలనూ భాగస్వాములను చేస్తాను. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నాం. 20247 నాటికి 43 వేల డాలర్ల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే ఇసుక, భూ ఆక్రమణల నిరోధక చట్టం, మద్యం పాలసీలు ప్రవేశపెట్టాం. క్లీన్ ఎనర్జీ, డ్రోన్, ఎలక్ట్రానిక్ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇన్‌ఫ్రా లపై పాలసీలు తెచ్చాం. ఇలా 10 పాలసీల ఆధారంగా విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మనం తెచ్చిన పాలసీలు దారిద్రాన్ని నిర్మూలించి... ఉద్యోగ కల్పనకు ఉపయోగపడతాయి. ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త అనే నినాదం తీసుకొచ్చాం. రతన్ టాటా పేరుతో ఇన్నోవేషన్ హబ్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తాం. విశాఖ, రాజమండ్రి, విజయవాడ,అనంతపురంలో కూడా హబ్‌లు ఉంటాయి. టాటా సంస్థ 10వేల ఉద్యోగాల కల్పనకు ముందుకొచ్చింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, సత్యం వంటి దాదాపు 10 పెద్ద కంపెనీలు రాష్ట్రానికి తీసుకొస్తాం".

**సచివాలయాల పునర్వ్యవస్థీకరణ**

"ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఉంటుంది. ఎమ్మెల్యేలే దానికి ఛైర్మన్లుగా ఉంటారు. అక్కడ పరిశ్రమలు పెట్టించే బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి. అమరావతికి కేంద్రం.... ఏడీజీ, ప్రపంచ బ్యాంకు ద్వారా రూ.15 వేల కోట్ల ఆర్థికసాయం అంది ంచేందుకు ముం దుకొచ్చింది. సచివాలయాలను రీ – ఆర్గనైజ్ చేయాల్సి ఉంది. జవాబుదారీతనాన్ని ఏర్పరిచి అన్ని సచివాలయాలను అంతర్భాగం చేస్తూ మరింతగా సేవలందించేలా చేస్తాం. పంచాయతీల్లో చేపట్టిన పనులు కూడా జనవరిలోపు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆదేశాలిచ్చారు. రూ.860 కోట్లతో రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం."

**నేనూ నేర్చుకున్నా....**

"ఎమ్మెల్యేల కోసం ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమం నుంచి నేనూ రెండు విషయాలు నేర్చుకున్నాను. గ్రీన్ బడ్జెట్‌తో పాటు సస్టైనబుల్ బడ్జెట్‌పైనా కొంత అవగాహన వచ్చింది. ప్రకృతి అవసరాల నిమిత్తం ఖర్చుచేసే నిధులతో పాటు సోలార్, విండ్, బయోగ్యాస్ వంటి ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయాన్ని కూడా కలుపుకొని గ్రీన్ బడ్జెట్ ప్రవేశపెడితే బాగుంటుందన్న ఆలోచన వచ్చింది. వచ్చే ఏడాది నుంచి దీనిపై దృష్టి పెడదాం. అలానే సస్టైనబుల్ బడ్జెట్ కూడా రాష్ట్రానికి అవసరమే". ఇసుక పాలసీని అందరూ చదివి అర్థం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. చీరాల ఎమ్మెల్యే కొండయ్య మాటాడుతూ...ఇసుక పాలసీ బాగోలేదన్నారు.

# అభివృద్ధికి బ్రేకులు వేయడంలో పీహెచ్‌డీ

(మొదటి పేజీ తరువాయి)

చంద్రాపూర్/షోలాపూర్: మహారాష్ట్రలో ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ)పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ అవినీతికి మారుపేరు అని మండిపడ్డారు. అవినీతి పార్టీలు జట్టుకట్టాయని అన్నారు. అభివృద్ధికి బ్రేకులు వేయడంలో ఎంవీఏ పార్టీలు పీహెచ్‌డీ చేశాయని, కాంగ్రెస్ పార్టీ డబుల్ పీహెచ్‌డీ చేసిందని ధ్వజమెత్తారు. మంగళవారం చంద్రాపూర్, షోలాపూర్‌లో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధాని మోదీ మాట్లాడారు.అభివృద్ధి చేయడం చేతకాని పార్టీలకు అభివృద్ధిని అడ్డుకోవడం మాత్రమే తెలుసని విమర్శించారు. చంద్రాపూర్ ప్రజలు రైలు మార్గం కావాలని దశాబ్దాలుగా కోరుతున్నారని, కాంగ్రెస్ కూటమి ఆ ప్రయత్నం నెరవేరనివ్వలేదని అన్నారు. మహాయుతి పాలనలో మహారాష్ట్రలో ప్రతిపక్షాలకు అందనంత వేగంతో అభివృద్ధి జరుగుతోందని వివరించారు.మరో ఐదేళ్లపాటు ఇదే వేగంతో ప్రగతి కొనసాగిస్తామని, అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమికి అధికారం అప్పగించాలని కోరారు. బీజేపీ మేనిఫెస్టో 'మహారాష్ట్ర వికాస్ కీ గ్యారంటీ'గా మారడం ఖాయమన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అంటే అర్థం డబుల్ స్పీడ్ డెవలప్‌మెంట్ అని వివరించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

**బడుగులను కాంగ్రెస్ ఎదగనివ్వలేదు**

"దేశాన్ని పాలించడానికే జన్మించామని కాంగ్రెస్ రాజకుటుంబం భావిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలను కాంగ్రెస్ పైకి ఎదగనివ్వలేదు. రిజర్వేషన్ల గురించి మాట్లాడితే ఆ పార్టీకి చిరాకు పుడుతోంది. దళితులు, గిరిజనులు, బీసీలు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కులను ప్రశ్నిస్తూ 1980వ దశకంలో రాజీవ్‌గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రకటనలు ఇచ్చింది. ఆ పాత ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ రిజర్వేషన్ వ్యతిరేక వైఖరిని వీటిని బట్టి అర్థం చేసుకోవచ్చు.

# కొత్తగా నాలుగు డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 4 కొత్త డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చెప్పారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణతో పాటు కొత్త ల్యాబ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, అదనంగా కనీసం 150 (అదనంగా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి అవసరమైన మేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి పేర్కొన్నారు. మంగళవారం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎంసీఐడీసీ) అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. నాసిరకం, నకిలీ మందులు తయారు చేసే సంస్థలపై, వాటిని విక్రయించేవారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మా కంపెనీలు, ఔషధ తయారీ యూనిట్లు, మందుల దుకాణాల్లో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో ఫిర్యాదుల విభాగాలు (కంప్లైంట్ సెల్స్), వీటి ఆకస్మిక తనిఖీల కోసం రాష్ట్ర స్థాయిలో విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిణీ చేసే మందుల కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారం అందించాలని డీసీఏ అధికారులకు సూచించారు.

# ఎనభై ఫీట్లుగా అల్విన్ బైపాస్‌రోడ్డు విస్తరణ

రూ.12 కోట్లు మంజూరు చేయించిన జగ్గారెడ్డి

బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఆరుచోట్ల జంక్షన్లు

2.5కి.మీలు పాదయాత్ర చేసి పరిశీలించిన జగ్గారెడ్డి

ప్రజలు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు జగ్గారెడ్డి ఆదేశం





**సంగారెడ్డి:(డైలీ రిపోర్ట్ )నవంబరు12:** ఎనభై ఫీట్లుగా సంగారెడ్డి పట్టణంలోని అల్విన్ బైపాస్‌రోడ్డును విస్తరించడానికి రూ.12 కోట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విడుదల చేయించారు. ఐబీ గెస్ట్‌హౌజ్ నుండి నేషనల్ హైవే సమీపంలోని గుర్రపు బొమ్మ వరకు 2.5 కిలోమీటర్లు ఈ రహదారిని విస్తరించే క్రమంలో మంగళవారం జగ్గారెడ్డి సమీక్షించారు. మున్సిపల్, ఆర్అండ్‌బి, ఎలక్ట్రిసిటీ, హెచ్ఎండీఏ అధికారులతో కలిసి బైపాస్ రోడ్డులో పర్యటించారు. రోడ్డు మధ్యలో సింగిల్ స్టోన్‌తో డివైడర్ ఏర్పాటు చేయాలని, ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేపట్టాలని ఆదేశించారు. రహదారి విస్తరణలో భాగంగా డబ్బాలను తాత్కాలికంగా తొలగించి, పనులు పూర్తికాగానే అదే చోట మళ్లీ డబ్బాలు ఏర్పాటు చేయించాలని సూచించారు. 2.5కి.మీలు జగ్గారెడ్డి పాదయాత్ర చేస్తూ వ్యాపారులు, ప్రజల సలహాలు స్వీకరించారు. రహదారి విస్తరణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పారు. కాగా ఐబీగెస్ట్ నుండి గుర్రపు బొమ్మ వరకు ఆరుచోట్ల జంక్షన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బసవేశ్వర, శివాజీ, అంబేద్కర్, మహాత్మగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల పేరిట ఈ జంక్షన్లు ఉండాలన్నారు...




## అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యే

సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు కలిశారు. ...

**సంగారెడ్డి :డైలీ రిపోర్ట్ 12నవంబర్24:** సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు చర్చించారు.ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం తగదని ధాన్యం కొనుగోలుకు రైతులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు..సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,బస్సుల కోసం రోడ్డుపైనే పడిగాపులు కస్తున్నారని వెంటనే షెల్టర్ , మూత్రశాలు ఏర్పాటు చేయాలని కోరారు. .

## కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ రైతు పాదయాత్ర



కోరుట్ల:(డైలీ రిపోర్ట్ )12నవంబర్ రైతుల కిచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కోరుట్ల నుండి జిల్లా కేంద్రం జగిత్యాల వరకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించిన రైతు పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి.హాజరైన మాజీ ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, మార్క్ ఫెడ్ మాజి చైర్మన్ లోక బాపురెడ్డి ,మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమతదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**అనంతగిరి,నవంబర్12,(డైలీ రిపోర్ట్):** మండల పరిధిలోని బొజ్జ గూడెం తండాలో శ్రీ హర హర పుత్ర అయ్యప్పస్వామి సన్నిధిలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు అన్నదాతగా గుగులోతు వాసు.పార్వతి. మాలోతు ఉదయ్ దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు జరుగుతున్న అన్నదానంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి గురుస్వామి, స్వాములు, తదితరులు పాల్గొన్నారు...

## శంకర్ పల్లి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ

**శంకర్పల్లి నవంబర్ 12:(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి ముదిరాజ్ సంఘం నూతన కమిటీ యన్ను కోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు రాగుల పల్లి నారాయణ ముదిరాజ్, అధ్యక్షులు -మైసయ్య ముదిరాజ్ , ఉప అధ్యక్షులు -మన్నె వెంకటేష్ ముదిరాజ్ , జనరల్ సెక్రటరీ -శ్రీకాంత్ ముదిరాజ్ ,సెక్రటరీ -N జంగ్గన ముదిరాజ్ , సెక్రటరీ -S రాములు ముదిరాజ్ ట్రైజరర్ -నరేష్ ముదిరాజ్ ,ఎగుసుకుటివు -మన్నే పాండు ముదిరాజ్ , యగుసుకుటివ్ -మన్నే నర్సిములు ముదిరాజ్ , యగుసుకుటివ్ -లాగల హన్మంత్ ముదిరాజ్ , సలహా దరు లు =G.సుధీర్, ముదిరాజ్ J. నర్సిములు ముదిరాజ్ ,బద్రి. శ్రీకాంత్ ముదిరాజ్ ,కావలి వెంకటేష్ ముదిరాజ్,కావలి సుధాకర్ ముదిరాజ్ ,సందేపెట్ట హరి ముదిరాజ్ ,తలరీ వెంకట రామ్ ముదిరాజ్ ,తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్, తలారి యాదగిరి ముదిరాజ్ , సారా నర్సిములు ముదిరాజ్. కావలి తిరుపతి ముదిరాజ్ ,నర్సిములు ముదిరాజ్ అంతప్ప గూడ,శీలం శంకర్ ముదిరాజ్, కావలి కృష్ణ ముదిరాజ్ మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## బీసీ విద్యార్థులకు ఫీజు రియింబర్స్ మెంట్

విడుదల చేయాలి: బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్ల కృష్ణ



**శంకర్‌పల్లి నవంబర్ 12 (డైలీ రిపోర్ట్):** బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ వెంటనే ఇవ్వాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్ల కృష్ణ అన్నారు. మంగళవారం శంకర్‌పల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు ఇంటర్మీడియట్ నుంచి పీజీ వరకు మూడు సంవత్సరాల నుంచి ఇంజనీర్ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సైతం ఫీజు రియింబర్స్ మెంట్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు యాజమాన్యం ఫీజు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని దీంతో విద్యార్థులు అటు యాజమాన్యానికి ఇటు తల్లిదండ్రులను అడగలేక సతమతమవుతున్నారని అన్నారు. విద్యకు సైతం దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రియింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# టైం కు ఫుడ్ పెట్టారు.. నీళ్ళు సరిపోవు

ఆధిపత్యం చేలాయిస్తున్న నార్త్ ఇండియన్ టీచర్లు

ఉపాధ్యాయులకు,వర్కర్ లకు ఇవ్వని క్వాటర్స్

అవస్థలు పడుతున్న విద్యార్థులు

మేనేజ్మెంట్ ను నిలదీసిన విద్యార్థులు తల్లిదండ్రులు

మహబూబాబాద్/కొత్తగూడ, నవంబర్ 12 (డైలీ రిపోర్ట్): రేపటి పౌరులను తీర్చిదిద్దే పాఠశాలలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. 40 కోట్ల వ్యయంతో నిర్మించిన విద్యార్థులకు పాఠశాలలో ఏర్పాటు చేసినా కనీసం నీరు, ఉపాధ్యాయులు అందుబాటులో లేదు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలలం పోగుల్లపల్లీ లో అక్టోబర్ సెకండ్ తారీఖు న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓపెనింగ్ చేసిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో సరిపోను నీళ్ళు రావడం లేదని ఉపాధ్యాయులు బోధన సక్రమంగా సాగడం లేదని తెలుస్తుంది. ఆ...పాఠశాల విద్యార్థులు ఆందోళనకు దిగారు. విద్యార్థుల అవస్థలు పడుతున్నారని తల్లిదండ్రులకు చెప్పనివ్వకుండా అడ్డుపడుతూ... భయానికి గురిచేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు మాట్లాడుతూ మాకు గాయాలు తగిలిన తల్లితండ్రులకు తెలియనివ్వడం లేదని, ఉపాధ్యాయ క్వాటర్స్ లో నీళ్లు పట్టుకున్నాకే పిల్లలకు నీళ్లు వదులుతున్నారని, ఉదయం 7 కు పెట్టవల్సిన టిఫిన్ 10 గంటలకు పెడుతున్నారని క్లాస్ కు ప్రతి రోజు లేట్ అవుతుందని విద్యార్థులు అన్నారు. నైట్ టైమ్ లో కరెంట్ సమస్యలు ఉన్నాయని, స్నానాలు చెయ్యడానికి నీళ్లు లేవు. నిత్యవసర పనులకు నీళ్లు రాకపోవడంతో బాత్ రూం లు వాసన వస్తున్నాయని ఇబ్బంది పడుతున్నారని, అలాగే నార్త్ ఇండియన్ టీచర్లు ఉండటంతో అన్ని సిలబస్ లను హిందీ లో మాత్రమే బోధిస్తున్నారని ఇంగ్లీష్ లో అసలే భోదించడం వల్ల అర్థం కావడం లేదని ఈ విషయమై మేనేజ్మెంట్ కు చెప్పిన అసలే పట్టించుకోవడం లేదు అన్నారు. అలాగే చిన్న పిల్లలమైన మమ్ములను (విద్యార్థులను) కాళ్ళతో కొడుతున్నారని, ఉపాధ్యాయులు పెట్టే టార్చర్లకు క్లాసుకు వెళ్లాలంటే భయంగా ఉందని విద్యార్థులకు తెలుపుతున్నారు. నార్త్ ఇండియన్ టీచర్లు కొంత మంది ప్రాంతీయ భేదాలు తీసుకువచ్చి సౌత్ ఉపాధ్యాయులకు,వర్కర్ లకు క్వాటర్స్ ఇవ్వకుండా అడ్డుపడుతున్నారని సమాచారం. ఈ సమస్యను పాఠశాల యాజమాన్యంకు తల్లితండ్రులకు తెలుపగా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు.





# ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారంతా జర్నలిస్టులే..

## చిన్న పెద్ద పేపర్ అనే తారతమ్యం ఏంటి..!?

## అధికారులను మిస్ గేడ్ చేస్తున్న ఎర్రన లిస్టులు ఏర్నలిస్ట్'లు

## మావి పెద్ద పత్రికలంటూ బడాయిలు

## పెద్ద పత్రికలు అంటూ చెప్పుకుంటూ పెద్ద పెద్ద కుంభకోణాలు




అల్లం సాయికిరణ్ రెడ్డి (ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్) బ్యూరో:- నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చకుండా సత్యం చెప్పేవారంతా నిఖార్సయిన జర్నలిస్టులే. ప్రజా సమస్యలే అజెండాగా వార్తలు రాసేవారంతా నిజమైనవిలేకర్లే. నిజానికి రంగులు హంగులుఅక్కర్లేదు.. వాస్తవాన్ని చిత్తు కాగితం మీదరాసినా పాఠకుల ఆదరణ ఉంటుంది. ఈవిషయం అనేక సందర్భాల్లో నిరూపితమైంది. అంటే జర్నలిజానికి రంగులు,హంగులు, వివక్షతలు ఉండవు. ప్రజలకోసం పనిచేసేవారంతా పాత్రికేయులైనప్పుడు చిన్నా, పెద్ద అనే తారతమ్యంఉండు. ఇదంతా ఎందుకు చెప్పాల్సివస్తోందంటే ఇటీవల అవగాహన లేనివారు కొందరు నకిలీ జర్నలిస్టుల మీదచర్యలు తీసుకోవాలంటూ పోలీసులకుతెగ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భంలో నిజమైన జర్నలిస్టులంటే ఎవరు?నకిలీ జర్నలిస్టులంటే ఎవరు? అనేప్రశ్నకు సమాధానం తెలుసుకోవాల్సిందే.కార్పొరేట్ మీడియా, ప్రజా మీడియా,డిజిటల్ మీడియా ఏదైనా కావొచ్చు ఆసంస్థలో పనిచేసేవారంతా నిజమైన విలేకర్లే. ఆ సంస్థలు ఇచ్చే ఐడికార్డులు కల్గినవారంతా ఏ వార్తనైనా కవర్ చేయవచ్చు.అనుమతి ఉన్న ఏ సమావేశాలకైనాహాజరు కావచ్చు. ఇక ఓ వ్యక్తి తను పనిచేయకుండా ఏదో ఒక మీడియా సంస్థఐడీ కార్డును తనే స్వయంగా ముద్రించుకుని సమాజంలో విలేకర్లమంటూతిరిగితే వారు తప్పక నకిలీ విలేకర్లే.అంటే తను పనిచేయకుండానే ఆ సంస్థఐడీ కార్డు తనే ముద్రించుకుని ఆ సంస్థ .విలేకరిని అంటూ సమాజంలో చట్ట వ్యతిరేకకార్యకలాపాలకుపాల్పడుతున్నవారిని నకిలీ విలేకరిఅంటారు. ఇక్కడ అతి ముఖ్య మైనవిషయాన్ని అంతా అర్థం చేసుకో వాల్సిఉన్నది. దేశంలో ఎంత పెద్ద మీడియాసంస్థ ఐడీ కార్డు కల్గి ఉండి ఆ సంస్థలోఅతిపెద్ద హెరీదాలో పనిచేసే జర్నలిస్టుఅయినా చట్టవ్యతిరేక కార్యకలా పాలకుపాల్పడితే శిక్షార్హుడే. చట్ట వ్యతిరే కకార్యకలాపాలకు పాల్పడటానికి చిన్న,పెద్ద మీడియాలని తేడా ఉండదు. ప్రతివ్యవస్థలో లోపాలున్నట్లు చిన్న, పెద్ద మీడియాల్లో కూడా లోటుపాట్లుంటాయి. చిన్నమీడియాల్లో పనిచే వారంతా చెడ్డవారుకాదు.. పెద్ద మీడియాల్లో పనిచేసేవారంతామంచి వారు కాదు. మంచీ చెడులనేటివిఅన్ని సంస్థల్లో ఉంటాయి. అక్రిడేషన్ కార్డుఉన్న జర్నలిస్టు బ్లాక్ మెయిలింగుకు పాల్పడితే చట్ట ప్రకారం అది నేరమే. అక్రిడేషన్ఉన్నంతమాత్రనా తప్పు ఒప్పు అయిపోదు. నేరం ఎవరు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. ఇక నకిలీ విలేకరి అనే విషయం ప్రస్తావనను



కొందరుపదేపదే తీసుకరావడం వెనక పెద్ద కుట్రేదాగి ఉన్నది. ఇన్నాళ్ళూ కొన్ని జర్నలిస్టువర్గాలు,మీడియా ప్రతినిధులు సిండికేట్గా ఏర్పడి తాము రాసిందే జర్నలిజం..తాము చెప్పిందే వేదం అనే ధోరణితోమొత్తం వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకునిరాజ్యమేలారు. ఇప్పుడు దేశ, రాష్ట్ర జనాభాపెరిగింది. సమస్యలు పెరిగాయి. పత్రికలు,మీడియా సంస్థలు పెరిగాయి...జర్నలిస్టులు పెరిగారు. ఇక్కడే అసలుసమస్య మొదలయింది. ఇన్నాళ్ళూ సిండికేట్ పాత్రికేయ రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంచెలాయించిన వారి పలుకుబడి, పరపతి,ఆర్థిక వనరులకు గండిపడింది. పోటీఏర్పడింది. ఇక ఏం చేయాలో పాలుపోకమేమే అసలు జర్నలిస్టులం.. మిగతా వారు నకిలీ విలేకర్లు అంటూ వివిధ సంస్థల్లో అధికారికంగా జర్నలిస్టులుగా ఉన్నవారి మీద కూడా విషపు ప్రచారాన్నిమొదలు పెట్టారు. వివిధ మీడియాలఐడెంటిటీ కార్డులు అధికారికంగా ఉన్నవారు నకిలీ విలేకర్లు ఎట్లయితరో ప్రెస్క్లబ్బుల పెద్ద సార్లు.. కొన్ని జర్నలిస్టు సంఘాల సూడో మేధావులు సమాధానం.చెప్పాలి. ఇక వార్తల్లో మంచీ చెడులసంగతి మాట్లాడాల్సి వస్తే పెద్ద పత్రికల్లోవచ్చేవన్నీ మంచి వార్తలని, చిన్న పత్రికల్లో వచ్చే వార్తలన్నీ నాసిరకమని ప్రచారం చేసేవారిది అవివేకమే. ఎందుకంటేప్రజా సమస్యలే అజెండాగా వార్తలనుప్రచురితం చేసేవన్నీ ప్రజా మీడియాలే.ఇక రాజకీయ పార్టీల ప్రయోజనాలకోసం ఏర్పడిన మీడియాల్నీ పార్టీ మీడియాలే. మరి ప్రస్తుతం ఉన్న పెద్ద మీడియాల్లో నూటికి తొంభైశాతం పార్టీ మీడియాలే.పార్టీ మీడియాల్లో ఆయా పార్టీలప్రయోజనమే ప్రథమ ప్రాధాన్యంగాఉంటుంది. మరి ఈ విషయాన్ని మరచిమేమే పెద్ద జర్నలిస్టులం.. ప్రెస్ క్లబ్బులపెద్ద సార్లం అంటూ జబ్బలు చరుచుకునివిర్రవీగేవారికి ఒక్కసారి తాము ఏ మీడియాల్లో పనిచేస్తున్నామే.. ఎవరి కోసంపనిచేస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అప్పుడే చిన్న, పెద్ద అంటే ఏంటోఅర్థమవుతుంది. అందుకే మరోమారుచెప్పేదేంటంటే కార్పోరేట్ మీడియాలు,పార్టీ మీడియాల్లో పనిచేసేవారు ఆకాశంనుంచి ఏం ఊడిపడలేదు. వారు కూడాసామాన్య పాత్రికేయులే. ఈ విషయాన్నిమరచి మేం అహా.. ఒహో.. అంటూమిడిమిడి జ్ఞానంతో అహంకారంతోవిర్రవీగితే కాలగర్భంలో కల్సిపోక తప్పదు. ఇప్పటికే ప్రెస్ క్లబ్బులో కొందరిఅహంకార వైఖరితో పోటీ ప్రెస్ క్లబ్బులుఏర్పడుతున్నాయి. మితిమీరిన నియంతృత్వంతో వ్యవహరించే జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలు కనుమరుగవుతున్నాయి. ఇప్పుడు పోటీ జర్నలిస్టు సంఘాలుఎన్నో ఏర్పడుతున్నాయి. ఏక ఛత్రాధిపత్యానికి కాలం చెల్లింది. ఇక ఈ పరిస్థి= తుల్లో చేసేది ఏమీ లేక సకిలీ జర్నలిస్టుఅని ఒక విష ప్రచారాన్ని సాటి పాత్రికేయుల మీదే చేస్తూ .. నకిలీ విలేకర్లమీద చర్యలు తీసుకోవాలంటూ పోలీసుస్టేషన్ల మెట్లు ఎక్కి ఫిర్యాదులు చేయడంచూస్తే వారి పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ప్రజాసమస్యలను మరచి పైరవీలు, సిండికేట్లు,దసరా మామూళ్ల కోసం సారా దుకాణాలకు లిస్టులు పంపించడాలు వంటిచేయగూడని పనులు చేసుకుంటూ మేంపెద్ద జర్నలిస్టులం.. మిగతా వారంతానకిలీ జర్నలిస్టులని ఊరూరు తప్పుడుప్రచారం చేపట్టేవారు ఎంతటివారైనానీ నీతిమాలినవారే. అలాంటి వారికి బరాబర్కలంతో గుణపాఠం చెబుతాం.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించండి..

**ఆర్డీవో కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు జీవోలను అమలుపరచండి..**

**సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్చెరు :(డైలీ రిపోర్ట్ )12నవంబర్ 24:** శరవేగంగా అభివృద్ధి చెందిన పటాన్చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని.. గత ప్రభుత్వ హాయంలో మంజూరైన రెవెన్యూ డివిజన్, పాలిటెక్నిక్ కళాశాల, రిజిస్ట్రేషన్ కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు తగిన సిబ్బందిని కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను వివరించడంతోపాటు చేపట్టబోయే పనుల వివరాలను నివేదిక రూపంలో అందించారు. రాష్ట్ర రాజధానికి కూత వేటు దూరంలో ఉన్న పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో నూతన కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవుతుండడంతో ఇందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన చేయాల్సి వస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. నియోజకవర్గానికి మంజూరైన రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యాలయాలకు సంబంధించి స్థలాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్లు, ఆర్డీఓ కార్యాలయం పనుల కోసం నిత్యం పటాన్చెరు ప్రజలు జిల్లా కేంద్రమైన సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# సంగారెడ్డి లో భక్తిశ్రద్ధలతో 9 కుండముల గాయత్రి మహాయజ్ఞం

## మహాయజ్ఞంలో పాల్గొన్న 51 పుణ్య దంపతులు



**సంగారెడ్డి, (డైలీ రిపోర్ట్ )12నవంబర్ 24:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో తొమ్మిది కుండముల గాయత్రి మహా యజ్ఞంను అత్యంత భక్తి శ్రద్ధలతో మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ మహా యజ్ఞం ను సాయి మాణిక్ నగర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కుండముల గాయత్రి మహాయజ్ఞం అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతికుంజ్ హరిద్వార్ వారి సంరక్షణలో హిందూ సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. గో సంస్కారిత ఆహారాన్ని తీసుకుంటూ, సంవత్సరానికి 24 లక్షల గాయత్రీ జపం 24 సంవత్సరాల పాటు చేసి కోట్లాది మంది సాధకులను తయారు చేసిన పరమపూజ్య గురుదేవులు వేదమూర్తి తపోనిష్ఠ పండిత శ్రీరామశర్మ ఆచార్య శక్తి స్వరూపిణి మాతా భగవతీదేవి శర్మల సూక్ష్మ సంరక్షణలో శాంతికుంజ్ హరిద్వార్ చెందిన ప్రజ్ఞాపుత్రుల ఆధ్వర్యంలో జరుగుతున్న గాయత్రీ మహాయజ్ఞంలో ఎలాంటి భేదభావాలు లేకుండా స్త్రీ పురుషులందరూ యజ్ఞంలో 51 పుణ్య దంపతులు పాల్గొనడం విశేషం.ఈ గాయత్రి దేవి మహాయజ్ఞంలో పుంసవనం, నామకరణం, విద్యారంభం, గాయత్రి మంత్రదీక్ష మున్నగుసంస్కారాలను హిందూ సాంప్రదాయ పద్ధతిలో గాయత్రీ మాత మహా యజ్ఞం సాయి సంగారెడ్డి పట్టణం లోని సాయి మాణిక్ నగర్ కాలనీలో జరిగింది. సంగారెడ్డి పట్టణ లోనిసాయి మాణిక్ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి , సభ్యుల ఆధ్వర్యంలో మహా యజ్ఞంలో కాలనీలోని భక్తులందరూ మహిళలందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. మహా యజ్ఞం అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు . కార్యక్రమములో భాగంగా సాయంత్రం 5.00 గంటలకు దీప మహా యజ్ఞం కాలనీలోని మహిళలందరూ తమ తమ ఇళ్ల నుంచి దీపాలను అలంకరించుకొని ఈ దీప యజ్ఞ కార్యక్రమానికి హాజరై దీపాలను వెలిగించి దీప యజ్ఞ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం మంగళ హారతులు గాయత్రి మాతకు హారతులు ఇచ్చి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సాయి మాణిక్ నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వినోద్ కుమార్, శంకర్ (పోస్టల్), సోమశేఖర్, బసప్ప, శంకర్ (ఎంఈఓ), శివన్న, శంకర్, పోలీస్ రాములు, చన్ బసప్ప ,కిష్టయ్య, మల్లేశం, రఘుపతి, సంగమేశ్వర్ రెడ్డి మహిళలు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంపుకు బయలుదేరి వెళ్లిన జేఎన్టీయూ విద్యార్థులు

**సంగారెడ్డి, (డైలీ రిపోర్ట్ )12నవంబర్ 24:** రాష్ట్రంలోని జేఎన్టీయూ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ అడ్వెంచర్ క్యాంప్ 2024- 25 కోసం మంగళవారం హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని మనాలి పట్టణానికి బయలుదేరి వెళ్లారు. మొత్తం ఆరు జేఎన్టీయూలకు సంబంధించి మొత్తం 10 మంది విద్యార్థులు క్యాంపుకు ఎంపికయ్యారు. జేఎన్టీయూ సుల్తాన్పూర్ నుంచి డి వంశీ, జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి పవన్, గోపీనాథ్, ఎస్ ఎన్ ఐ టి నుంచి నికిత, సీఎంఆర్ఐటి నుంచి శివ కృష్ణ సరయు ఏసీఈ నుంచి నిఖిల్ మహాలక్ష్మి బయలుదేరిన వారిలో ఉన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ గా ఉదయ్ రంజన్ విద్యార్థుల వెంట వెళ్లారు. ఈ అడ్వెంచర్ క్యాంప్ 9 రోజులపాటు కొనసాగుతుందని జేఎన్టీయూ వర్గాలు పేర్కొన్నారు.

**Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707**